క్లుప్తంగా

మండల అధ్యక్షుడిగా రజినీకాంత్ గౌడ్



మరిపెడ రూరల్: మండలంలోని ఎడ్జెర్ల గ్రామానికి చెందిన సొంటి రజినీకాంత్ బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా నియామకం అయ్యాడు. ఈమేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఈ నియామక పత్రం అందజేశాడు.

వెండి కలశం బహూకరణ

గూడూరు: మండల కేంద్రంలోని శివాలయానికి రూ.1,00,116 విలువైన వెండి కలశాన్ని సోమవారం ఆలయ నిర్వాహకులకు దాత అందించాడు. మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన వీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి తనయుడు తరుణ్‌కుమార్‌రెడ్డి ఆలయం చైర్మన్ డాక్టర్ ఏపూరి రవీందర్‌రెడ్డికి కళశం బహూకరించాడు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



మరిపెడ: బీజేపీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతరాంనాయక్ కోరారు. మరిపెడలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో తీవ్రవాద కట్టడికి దేశాభివృద్ధికి బీజేపీ చేస్తున్న సేవలు గుర్తించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు పార్టీ మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

సుదర్శన యజ్ఞ పూజలు

మహబూబాబాద్ రూరల్: పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వేణుగోపాల స్వామివారి దేవాలయంలో సోమవారం సుదర్శన యజ్ఞం పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో శ్రీసుదర్శన భగవానుడి ఉత్సవమూర్తిని కొలువుదీర్చి యజ్ఞం ప్రారంభించి భక్తుల గోత్రనామాలపై అర్చన జరిపి పూజలు చేశారు. సాయంత్రం బండ్లు తిరగటం, ఆశ్వ వాహన సేవ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలతో స్వామివారు, అమ్మవార్లను రథంపై ఊరేగింపు నిర్వహించారు.

ఇఫ్తార్ విందు



గార్ల: మండలంలోని మద్దివంచ గ్రామంలో రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సోమవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు, రాగం రమేష్, శ్రీనివాస్, జనార్దన్, లోకేష్, వెంకన్న, భీముడు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జీపీ ట్రాక్టర్ డ్రైవర్ షేక్ హుస్సేన్ కుటుంబ సభ్యులకు సోమవారం నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో కారుపోతుల అనిల్, అయినాల మోహన్‌రావ్, చిల్లా మధు, కోట నరేష్, గుండె రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాపులో ఘర్షణ

పెద్దవంగర: ఇద్దరి వ్యక్తుల మధ్య టిప్పు విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఉన్న మహేశ్వర వైన్‌షాపులో అవుతాపురం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్, తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన శ్రీనివాస్ ఇద్దరు పని చేస్తున్నారు. టిప్పు తీసుకునే విషయంలో వీరికి మాటమాట పెరిగి ఘర్షణ పడ్డారు. బీరుబాటిళ్లతో ఇరువురు ఒకరికొకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో వేముల శ్రీనివాస్ తలకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గాయపడిన శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ఉత్సాహంగా హోలీ

జిల్లా వ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలు ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. యువతీ, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పురవీధుల్లో మేళతాళాలతో నృత్యాలు చేసుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు.
- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: హోలీ వేడుకల్లో మా అసోసియేషన్ సభ్యులు



మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు



నెహ్రూసెంటర్: హోలీ వేడుకల్లో పాల్గొన్న యువతీయువకులు



తొర్రూరు: హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝూన్సీరెడ్డి



నర్సింహులపేట: బొజ్జన్నపేటలో..



కురవి: వేడుకల్లో పాల్గొన్న యువకులు



పెద్దవంగర: ఆర్సీతండాలో..



బయ్యారం: గౌరారంలో..



గార్ల: సీతంపేటలో హోలీ వేడుకల్లో ఉపాధి కూలీలు



నెల్లికుదురు: ఇనుగుర్తిలో మండలం చిన్ననాగారంలో..



చిన్నగూడూరు: హోలీ ఆడుతున్న మహిళలు



నెల్లికుదురు: వేడుకల్లో పాల్గొన్న ఎస్సై క్రాంతి కిరణ్



మరిపెడ రూరల్‌లో..



మహబూబాబాద్ అర్బన్: హోలీ సంబురాల్లో బీజేపీ శ్రేణులు



డోర్నకల్: చిలుకోడు గ్రామంలో..



గూడూరు: మర్రిమిట్టలో..



మరిపెడలో..



దంతాలపల్లి: మండలకేంద్రంలో..



మానుకోటలో వేడుకల్లో మార్వాడీ మహిళలు



కేసముద్రం: రంగులను చల్లుకుంటున్న మహిళలు



మానుకోటలో హోలీ సంబురాల్లో పాల్గొన్న మార్వాడీలు



కొత్తగూడ: హోలీ ఆడుతున్న మహిళలు



గంగారంలో..

రహదారిపైనే మురుగు నీరు



రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు

మరిపెడ రూరల్: మండలంలోని భూక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో గుండా ఎల్లంపేట వెళ్లే డబుల్ రహదారి బురదమయంగా మారింది. భూక్యతండా గృహాల నుంచి వెలువడిన మురుగు నీరంతా ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. ఏడాది పొడవున ఇదే తంతుగా కొనసాగుతుందని తండా వాసులు చెబుతున్నారు. దీంతో ఈ రహదారి గుండా వెళ్తుంటే వాహనాలు జారి పడుతున్నట్లు వాహనదారులు వాపోతున్నారు. దీంతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందన్నారు. ఇలానే కొనసాగితే ద్విచక్రవాహనదారులు తమ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శికి చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నఅధికారులు స్పందించి ప్రధాన రహదారిపై బురద నీరు తొలగించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులతోపాటు తండా వాసులు వేడుకుంటున్నారు.

‘బీఆర్‌ఎస్ పాలనతోనే సాగునీటి కష్టాలు’



కాల్వను పరిశీలిస్తున్న ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ అవినీతి పాలనతోనే రైతాంగానికి సాగు నీటి కష్టాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాధాపురం పరిధి నుంచి చెన్నూరు రిజర్వాయర్‌కు అనుసంధానమైన దేవాదుల కాల్వను ఆమె పరిశీలించి మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వహణ లోపంతో కాల్వల్లో మట్టి, చెత్త పేరుకపోయి సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. నాలుగు రోజుల్లో పంట పొలాలకు సాగు నీరందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నిరంజన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పాండు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి శేషవాహన సేవ

దుగ్గొండి : మండలంలోని కేశవాపురం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం రెండో రోజుకు చేరుకోగా ఉత్సవాల్లో భాగంగా దేవతారాధన, మహా కుంభస్థాపన, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హననం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కేశవాపురం, పెంచికలపేట, నీరుకుళ్ల, లక్ష్మీపురం, బంధంపల్లి, తదితర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పూజలు చేశారు. అనంతరం వేంకటేశ్వరస్వామిని శేషవాహనంపై ఊరేగిస్తూ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జితేందర్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఈట కిరణ్‌కుమార్, కేశవాపురం , పెంచికలపేట, నీరుకుళ్ల, లక్ష్మీపురం, బంధంపల్లి గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్యమిత్రుల బాసట

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండకు చెందిన మాచర్ల ప్రవీణ్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా బాల్యమిత్రులు ఆయన కూతుర్ల పేరిట రూ.51 వేల డిపాజిటు చేసి బాండ్ పత్రాన్ని అందించి బాసటగా నిలిచారు. మృతుడు ప్రవీణ్ ఆటో నడుపుకుంటూ హఠాన్మరణంతో ఇద్దరి కూతుర్ల దీనస్థితి చూసిన బాల్యమిత్రులతోపాటు మూన్ యూత్ సభ్యులు కలిసి బాండ్ అందజేశారు. వారిని గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

ఖానాపురం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని బుధరావుపేట శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మంగళవారిపేటకు చెందిన లింగయ్య ద్విచక్ర వాహనంపై నర్సంపేట వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు లారీ తగిలి కిందపడిపోయాడు. స్థానికులు లింగయ్యకు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు. స్వల్ప గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వామపక్ష కూటమి విజయంపై హర్షం

కేసముద్రం: జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘన విజయం సాధించడంపై ఏఐఎస్ఎఫ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పును విద్యార్థులు ఇచ్చారని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్ తెలిపారు. ఈ తీర్పు మతోన్మాద శక్తులకు గుణపాఠం లాంటిదన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాదులకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

నాసిరకం నిర్మాణాలపై చర్య తీసుకోవాలి

బయ్యారం: మండలంలోని పలుగ్రామాల్లో సీసీ రహదారులను నాసిరకంగా నిర్మిస్తున్నారని వాటిపై అధికారులు పరిశీలన జరిపి చర్య తీసుకోవాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కొర్స నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో నిర్మిస్తున్న సీసీ రహదారులకు నాణ్యత లేని ఇసుకను వినియోగించటం వలన అవి త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా సీసీ రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమణాలు పాటించేలా అధికారులు చర్య తీసుకోవాలన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంపై ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల నిబంధనలు అతిక్రమించి మండలంలోని లక్ష్మీపురంతండాలో భూక్య సురేందర్ అనే వ్యక్తి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారి ఆర్.సుగుణాకర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి సోమవారం తెలిపారు.

అనంతాద్రిలో అష్టోత్తర శతకలశాభిషేకం



అభిషేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు

మహబూబాబాద్ రూరల్: అనంతాద్రి శ్రీవారి దశవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వయంభూ జగన్నాథ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం స్వామి వారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు అష్టోత్తర (108 కలశాలతో) శతకలశాభిషేకం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి, జ్యోతి దంపతులు, సౌమిత్రి హేమంత్ ఆచార్యుల యాజ్ఞిక నిర్వహణలో ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రదరాచార్యులు, శ్రవణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో సహ అర్చకులు శ్రీవారి పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ బలభద్రసుభద్ర సమేత జగన్నాథ స్వామివారు, గోదాదేవి అమ్మవారు, ఆళ్వార్లు, శ్రీభూనీలాసమేత వేంకటేశ్వరస్వామి వారికి అర్చకులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డాక్టర్ ఉమా దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. ఆలయ ట్రస్టీతోపాటు ఎమ్మెల్యే దంపతులు, భక్తులు కలశాలను తలపై మోసుకుని తీసుకొచ్చి అర్చకులకు సమర్పించగా వారు స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం పఠించారు.

నేడు మహాసుదర్శన యజ్ఞం



శతకలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నేడు ఉదయం మహాసుదర్శన యజ్ఞం, మహాపూర్ణాహుతి పూజలు నిర్వహించిన అనంతరం చక్ర తీర్థోత్సవం జరిపి, మహాకుంభప్రోక్షణ, వసంతోత్సవం పూజలు నిర్వహిస్తారని ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రదరాచార్యులు తెలిపారు. సాయంత్రం శ్రీపుష్పయాగం, ద్వాదశ ఆరాధన, సప్తావరణం, పవళింపు సేవ, ఇతర ప్రత్యేక పూజలు, ఉత్సవ పరిసమాప్తి జరుగుతాయని వారు పేర్కొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ పూజలు ప్రారంభం



ధ్వజస్తంభాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామంలో ఈనెల 27న బొడ్రాయి ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం గ్రామంలో బొడ్రాయి తల్లి శీతల పరమేశ్వరి విగ్రహాలు, ధ్వజస్తంభాన్ని ప్రత్యేక వాహనంపై ప్రతిష్ఠించి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దనియాకుల రామారావు, తెల్లబోయిన వెంకటరమణ, ఇమ్మడి గోవింద్, శ్రీను, సావిటి వీరయ్య, మాజీ సర్పంచ్ భారతి వెంగళరావు, చిర్ర శ్రీనివాస్, మీగడ శ్రీనివాస్ పాల్గొన్నారు.